



ఉమామహేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



కంఠేశ్వర్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నగరంలోని కంఠేశ్వరాలయంలో పాలతో అభిషేకం చేస్తున్న భక్తులు



నగరంలోని శంభుని గుడి వద్ద భక్తులు

శివోహం



శివలింగానికి హారతి ఇస్తున్న ఎంపీ అర్వింద్



మోర్తాడ్‌లోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో..

- జిల్లాలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
- ముక్కంటి నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- అంతటా శివాలయాలకు పోటెత్తిన భక్తజనం
- రోజంతా ఉపవాసం.. రాత్రంతా జాగరణ
- నేత్రపర్వంగా అర్ధరాత్రి లింగోద్భవ ఘట్టాలు
- నేడు జిల్లా వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమాలు

'ఓం నమఃశివాయ.. హరహర మహాదేవ.. శంభోశంకర..' అంటూ భక్తులు శివతన్మయత్వంలో ఓలలాడారు. మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణతో ఆ పరమ శివుడి ధ్యానంలో గడిపారు. జిల్లాలోని ఆర్మూర్, బోధన్ డివిజన్‌లోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో ఉదయం నుంచే భక్తులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నగరంలోని కంఠేశ్వర్, ఉమామహేశ్వర ఆలయం, శంభుని గుడి, నందిగుట్ట తదితర శైవక్షేత్రాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం, అర్ధరాత్రి లింగోద్భవ ఘట్టాలు నేత్రపర్వంగా సాగాయి. కాగా, శనివారం శివాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

(ఆంధ్రజ్యోతి, నిజామాబాద్ నెట్‌వర్క్)



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత లలిత



ముప్కాల్‌లో శివపార్వతుల కల్యాణంలో భాగంగా..



కుప్కల్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



హారతి ఇస్తున్న బోధన్ ఎమ్మెల్యే



సిరికొండలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పూజలు



ఘటనా స్థలంలో మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు మృతి

- రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైకు
- అంక్సాపూర్ శివారులో ఘటన

ఆర్మూర్ రూరల్, మార్చి 8: జిల్లాలో మహాశివరాత్రి పండుగ పూట విషాదం నెలకొంది. జిల్లాలోని వేల్పూర్ మండలం అంక్సాపూర్ శివారులోని 63వ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామానికి చెందిన తండ్రీ కొడుకు మృత్యువాతపడ్డారు. వివరాల్లోకి వెళితే.. దొన్కల్ గ్రామానికి చెందిన మాడవేటి రవీందర్ (55) మత్స్యకారుడిగా జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం 5గంటలకు తన కొడుకు మాడవేటి శివరాజ్ (25)తో కలిసి డయాలసిస్ చేయించుకోవడానికి ఆర్మూర్‌లోని ప్రభుత్వాసుపత్రికి బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యలో అంక్సాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని అతి వేగంతో శివరాజ్ బైక్‌తో ఢీ కొట్టాడు. ఈ ఘటనలో తండ్రీ కొడుకులిద్దరికీ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, వేల్పూర్ ఎస్సై వినయ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి సూచికలు, జాగ్రత్తలు తెలియజేయకుండా రోడ్డుపై నిర్లక్ష్యంగా లారీని నిలిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

విద్యాలయాలకు పక్కా భవనాలు చేపట్టేందుకు ప్రణాళిక

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రెంజల్, మార్చి 8: విద్యాలయాలు అద్దె భవనాల్లో లేకుండా వాటికి పక్కా భవనాలను కట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళిక చేపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ విద్యావ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం మెరుగైన చర్యలు చేపడుతుందని, ప్రతీ విద్యార్థి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపడుతుందని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవం రెంజల్ మండలం నుంచి వచ్చి ప్రారంభిస్తామనుకున్న అనివార్య కారణాలతో రాలేకపోయ్యాయని, బోధన్ పర్యటనకు వచ్చినప్పుడు రెంజల్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందని గురుకులాలలో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆర్డీవో రాజాగౌడ్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, జడ్పీ వైస్‌చైర్మన్ రజితాయాదవ్, ప్రిన్సిపాల్ హర్షియా నాజం, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వర్చువల్‌గా గురుకుల పాఠశాలను ప్రారంభిస్తున్న సీఎం



మృతదేహాలను బయటికి తీసుకొస్తున్న గజ ఈతగాళ్లు, పోలీసులు

ఎస్సారెస్పీలో మునిగి ముగ్గురు యువకుల మృతి

- శివరాత్రి స్నానానికి వచ్చి మృత్యువాత
- పండుగపూట విషాదం

ముప్కాల్, మార్చి 8: శివరాత్రి పండుగ సందర్భంగా గోదావరిలో పుణ్యస్నానాల కోసమని ఎస్సారెస్పీ జలాశయంలో స్నానానికి వెళ్లిన ఆ ముగ్గురి కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది. ఎస్సారెస్పీ జలాశయంలో స్నానానికి దిగిన ముగ్గురు యువకులు నీటిలో మునిగి మృతిచెందారు. ముప్కాల్ మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాశయంలో ఈత సరదా వారిని కనరాని లోకాలకు చేర్చింది. జక్రాన్‌పల్లి మండలంలోని గన్యా తండాకు చెందిన అజ్మీర సాయినాథ్ (16), బానవత్ లోకేష్ (16), అజ్మీత్ సాయికిరణ్ అలియాస్ మున్న (17), వంశీ, గోపాల్, అభిలు కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిలో స్నానం చేసి శివయ్యను దర్శించుకునేందుకు వచ్చారు. ఆనవాయితీ ప్రకారం గోదావరిలో స్నానాలు చేసి శివయ్యను దర్శించుకోవాల్సి ఉండగా యువకులు మాత్రం కారులో వచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లక్ష్మీ కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద జలశయంలో దిగారు. నీటిలో సిమెంట్ ఆకారంలో హౌజ్‌ల కనిపించడంతో ఒకరినొకరు ముగ్గురు యువకులు చేతులు పట్టుకొని లోపలికి వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో ఈత రాక నీటిలో గల్లంతయ్యారు. దీన్ని గమనించిన అక్కడున్న వారు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటికే విగతజీవులుగా కనిపించడంతో వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. సాయికిరణ్, సాయినాథ్ డిచ్‌పల్లిలోని ఎస్ఆర్ కాలేజీలో ఇంటర్ చదువుతుండగా, లోకేష్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చేస్తున్నాడు. ఘటనాస్థలాన్ని ఏసీపీ బస్వారెడ్డి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టంనిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. జలశయంలో గల్లంతైన మృతదేహాలను వెలికి తీసేందుకు బాల్కొండ ఎస్సై గోపి అందరి మన్ననలు పొందారు. గజఈతగాళ్లతో కలిసి శ్రమించారు.

ముంచుకొస్తున్న ముప్పు!





నిజామాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో భూగర్భ జలాలు భారీగా తగ్గిపోతున్నాయి. ప్రాజెక్టులు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. ఈ యాసంగిలో జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరగడంతో నీటి వినియోగం భారీగా పెరిగింది. బోర్లు, చెరువులు, ప్రాజెక్టుల నీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. జిల్లాలో సాగైన మొత్తం పంటలో 80శాతం వరి వేయడం వల్ల ఎక్కువ మొత్తంలో నీటిని తోడేస్తున్నారు. భూగర్భ జలాల వినియోగానికి విద్యుత్‌ను వాడడం వల్ల జిల్లాలో సరాసరి వినియోగం కూడా భారీగా పెరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భూగర్భ జలాలు ఎక్కువ మొత్తంలో తగ్గిపోగా ప్రాజెక్టుల నీటిని పొదుపుగా వాడాలని రైతులకు సాగునీటి శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలు మానివేసి వరిసాగు పెంచడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని ఆయా శాఖల అధికారులు అంచనా వేయడంతో పాటు ప్రభుత్వానికి నివేదించారు.

- జిల్లాలో తగ్గుతున్న భూగర్భ జలాలు
- శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల్లో భారీగా తగ్గిన నీటిమట్టాలు
- వరిసాగుతో గణనీయంగా పెరిగిన సాగునీటి వినియోగం

జిల్లాలో పెరిగిన యాసంగి సాగు విస్తీర్ణం

జిల్లాలో ఈ యాసంగిలో పంటల సాగు భారీగా పెరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు ఈ యాసంగిలో వేసిన అంచనా కంటే ఎక్కువ మొత్తంలో పంట సాగైంది. జిల్లాలో ఈయాసంగిలో 5లక్షల 6వేల 878 ఎకరాల్లో ఈ పంటలను వేశారు. జిల్లాలో ఊహించని రీతిలో గడిచిన ఐదేళ్లలో సాగుకాని విధంగా ఈ సంవత్సరం అత్యధికంగా వరిపంట సాగైంది. యాసంగిలో ప్రతి సంవత్సరం 3లక్షల 80వేల నుంచి 3లక్షల 95వేల ఎకరాల మధ్యనే సాగ వుతోంది. ఈ సంవత్సరం మాత్రం రైతులు ఎక్కువగా వరి కి మొగ్గుచూపడం వల్ల 4లక్షల 12వేల 978 ఎకరాల్లో వరి సాగైంది. గత సంవత్సరం యాసంగి కంటే ఈ సంవత్సరం 14వేల ఎకరాల్లో ఎక్కువగా వరిసాగైంది. రైతులు వరికి ధర రావడం, సన్నరకాలకు ఎక్కువగా డిమాండ్ ఉండడంతో ఈ యాసంగిలో ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. మొత్తం సాగైన వరి విస్తీర్ణంలో 2లక్షల 60వేల ఎకరాల వరకు సన్నరకాలను రైతులు సాగుచేశారు. ఈ యాసంగిలో రైతులు వరితోపాటు ఎర్రజొన్న, మొక్కజొన్న, పెసర, పొద్దు తిరుగుడు, సజ్జతో పాటు నువ్వులు, ఇతర పప్పు దినుసుల పంటలు వేశారు. మొత్తం విస్తీర్ణంలో 80శాతం వరకు వరి సాగు కావడంతో నీటి వినియోగం పెరిగింది.

వరిసాగుకు అధిక నీటి వినియోగం

జిల్లాలో రైతులందరూ వరిపంట వేయడం వల్ల ఎక్కువ మొత్తంలో నీరు వినియోగమవుతుంది. ఎండల వేడి కూడా పెరగడం వల్ల ఎక్కువ మొత్తంలో నీటిని వినియోగిస్తున్నారు. ఫిబ్రవరి నుంచే ఎండ తీవ్రత పెరగడం, టెంపరేచర్ 35నుంచి 37 డిగ్రీల మధ్య ఉండడం వల్ల ఈ వినియోగం ఎక్కువవుతుంది. రైతులు పంటల సాగును బోర్లు, చెరువులతో పాటు ఎత్తిపోతల పథకాలు, నిజాం సాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల కింద ఈ పంటల సాగు చేశారు. ఒకేసారి పంటల విస్తీర్ణం పెరగడం, ఎండల తీవ్రత పెరగడం వల్ల గడిచిన నెల రోజుల నుంచి ఎక్కువ మొత్తంలో నీటి వినియోగం చేస్తున్నారు. వరితోపాటు ఇతర పంటలకు నీటిని ఎక్కువ వాడడం వల్లఆ ప్రభావం భూగర్భ జలాలపై పడుతుంది. జిల్లాలో భూగర్భ జల మట్టాలు కూడా భారీగా తగ్గిపోతున్నాయి. జిల్లాలో సరాసరి 10మీటర్ల లోతులో ఈ భూగర్భ జలమట్టాలు ఉన్నా యి. గత నవంబర్‌కు ఇప్పటికి పోలిస్తే సుమారు 3 మీటర్ల లోతు నీటి మట్టాలు పడిపోయాయి. గత సంవ త్సరం నవంబర్‌లో జిల్లాలో భూగర్భ జలాలు 8.80మీటర్ల లోతులో ఉన్నాయి. అత్యధికంగా భీమ్‌గల్ మండలం గొనుగొప్పులలో 26.83మీటర్లలోతులో నీటి మట్టాలు ఉం డగా నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో 20.75మీటర్ల లోతులో నీళ్లు ఉన్నాయి. బోర్లు ఎక్కువగా వినియోగించడం, చెరువుల నీటినే పంటలకు వాడడం వల్ల భూగర్భ జలాలు పడిపోయాయని ఆ శాఖ అధి కారు లు భావిస్తున్నారు. ఈ నెలతో పాటు వచ్చే నెలలో వ్యవ సాయానికి నీటి వినియోగం ఎక్కువగా ఉండడంవల్ల మరింత తగ్గిపోతాయని అంచనా వేస్తున్నారు.

ఎల్‌ఎండీకి కొనసాగుతున్న నీటి విడుదల

జిల్లాలో యాసంగి సాగు మొదలుపెట్టినప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రాజెక్టులో 78టీఎంసీల నీరు ఉండేది. డిసెంబరు 18న నీటి విడుదలను చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టు పరిధిలో ఎల్‌ఎండీ వరకు నీటి విడుదల కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1068.60 అడుగుల నీళ్లు ఉండగా.. 26.307 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులో నుంచి ఈ యాసంగి రెండున్నర నెలల్లో 52టీఎంసీల నీటిని వినియోగించారు. వీటిలో 36టీఎంసీల వరకు ఎస్సారెస్పీ పరిధిలో పంటలకు ఇవ్వగా, 16టీఎంసీల వరకు మిడ్‌మానేరు, ఎల్‌ఎండీకి తరలించారు. యాసంగి పంటలకు ఈనెలాఖరు వరకు నీటి విడుదల చేయాల్సి ఉంది. ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటిలో కేవలం 16 టీఎంసీల వరకే వ్యవసాయానికి నీటిని అందించనున్నారు. మిగతా 10టీఎంసీల్లో 5టీఎంసీ లు డెడ్ స్టోరేజీకి నిల్వ ఉంచగా, మరో ఐదు టీఎంసీలు తాగునీటికి వినియోగించనున్నారు. వర్షాలు ఆలస్యమైనా వచ్చే ఆగస్టు వరకు తాగునీటికి ఇబ్బంది లేకుండా అందిం చేందుకు ఈ నిల్వలను ఉంచేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని ఎక్కువగా ఎల్‌ఎండీ దిగువకు తరలించడం వల్లే ప్రస్తుతం ఈ సమస్య వచ్చి నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయంలో ప్రాజెక్టులో 40టీఎంసీల వరకు నీళ్లు ఉన్నాయి. పంటలు పూర్తయినా 20టీఎంసీల వరకు నీటి నిల్వలు ఉండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేవు. నిజాంసాగర్ ప్రాజెక్టులో కూడా నీటి మట్టాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ప్రాజెక్టులో యాసంగి సాగుకు నీటి విడుదల చేసే సమయంలో 16టీఎంసీల వరకు నీళ్లు ఉండేవి ప్రస్తుతం ప్రాజె క్టులో 1396.33 అడుగుల నీళ్ల ఉండగా 7.870నీళ్లు ఉన్నాయి. మరో రెండు టీఎంసీల వరకు ఈ యాసంగి సాగుకు వినియోగించనన్నట్లు తెలిసింది. రెండు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడం వల్ల రైతుల్లో ఆందోళన పెరుగుతోంది.

మహాశివరాత్రితో ముగిసిన శివ దీక్షలు



ఇరుముడితో బయల్దేరిన స్వాములు

మోర్తా,మార్చి8: మండల కేంద్రంలో 108రోజులు, 14రోజుల పాటు శివాదీక్ష చేపట్టిన స్వాముల దీక్షలు మహ శివరాత్రితో ముగిశాయి. భక్తిశ్రద్ధలతో శివా దీక్ష చేపట్టిన స్వాములు మాల విరమణ కొరకు వేములవాడ, శ్రీశైలం దేవస్థానాలకు బయల్దేరి వెళ్లారు.

జక్రాన్‌పల్లిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను భక్తులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కలిగోట్ గ్రామంలో గల పుట్ట శివాలయాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు, ప్రజలతో పుట్ట శివాలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ, వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. జక్రాన్‌పల్లి, పడకల్, అర్గుల్, మునిపల్లినారాయణపేట్, లక్ష్మాపూర్, సికింద్రాపూర్, కేశ్‌పల్లి, చింతలూర్, బ్రహ్మణ్‌పల్లి, తొర్లికొండ, కొలిప్యాక్, అన్ని గ్రామాలలో పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చు కు న్నారు. ఉపవాస దీక్ష ఉన్న భక్తుల కోసం ఆలయంలో శనివారం అన్న దానం నిర్వహించనున్నారు. సికింద్రాపూర్‌లోని రాజరాజేశ్వరస్వామి ఆల యంలో, జక్రాన్‌పల్లి, అర్గుల్, మునిపల్లి శంకరుని ఆలయంలో, తొర్లి కొండ, పడకల్, వెంకటేశ్వరస్వామి ఆలయంలో, కొలిప్యాక్‌లోని లక్ష్మీనర్సిం హస్వామి ఆలయంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

'కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణపై బీఆర్ఎస్ రాజకీయం చేయడం తగదు'

ఏర్గట్ల, మార్చి 8: రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణపై బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పటి నుండే వారి మధ్య గొడవలు జరుగుతున్నాయని, ఇప్పుడు కొత్తగా బీఆర్ఎస్ నాయకుడిపై దాడి చేశారంటూ ప్రెస్‌మీట్‌లు పెట్టి మరి కాంగ్రెస్ పార్టీపై, పార్టీ నాయకులపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దాడి జరిగిన రోజేదాడికి పాల్పడ్డ వారిపై కేసులు నమోదయ్యాయని, ఓటమిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై అనవసరమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని, ఇకపై ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, ఆడెపు గంగాప్రసాద్, గడ్డం జీవన్, ముస్కు మోహన్, రవి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏర్గట్లలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గ్రామాల్లో పాలన అస్తవ్యస్తం..!



కారేగాం మంచినీటి పథకంలో నాచు పేరుకుపోయిన దృశ్యం



కొడిచర్లలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త



జల్లాపల్లిలో రోడ్డు పక్కన నిలిచిన మురికి నీరు

కోటగిరి,మార్చి8: గ్రామ సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులుగా నియమించింది. ప్రస్తుతం తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంపీవో, ఆయా శాఖల్లో గెజిటెడ్ అధికారులను నియమించింది. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో అధికారులను బదిలీ చేయడంతో గ్రామీణ ప్రాంతాలలో పాలన గాడి తప్పుతోంది. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, ఎంపీవోతో కలిసి 15రోజులకు లేదా నెలకోసారి గ్రామసభలు నిర్వహించాల్సి ఉంది. గ్రామసభల్లో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. అధికారులకు పని ఒత్తిడి వల్ల గ్రామాలలో పాలన కుంటుపడుతుంది.

● ఇది సంగతి

కోటగిరి ఉమ్మడి మండలంలో 28గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారు సొంత శాఖతో పాటు తమకు కేటాయించిన మూడు నుంచి నాలుగు గ్రామాల బాధ్యతలను పంచాయతీ కార్యదర్శుల భాగస్వామ్యంతో నిర్వర్తిస్తున్నారు. సర్పంచ్‌లకు ఉండే బాధ్యతలు ప్రత్యేక అధికారులకు అప్పగించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి సారించడం ఇబ్బందులు తప్పడం లేదు. చాలా చోట్ల పంచాయతీ కార్యదర్శులు మధ్యాహ్నం నుండి అందుబాటులో ఉండడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

● వేసవిలో నీటి ఎద్దడి తీరేనా

పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులకు జాయింట్ చెక్ పవర్ రాకపోవడంతో పారిశుధ్యం, వీధి దీపాలు తదితర నిర్వహణ ఖర్చులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జాయింట్ చెక్ పవర్ ఇచ్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో గ్రామాలలో సమస్యలు పరిష్కరించడం సవాలుగా మారుతుంది. ప్రస్తుతం వేసవికాలం సమీపించడంతో గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తె అవకాశం ఉంది. తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. సుద్దులం తండా, బర్దీపూర్ తండాతో పాటు పలు గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. పలు గ్రామాల్లోనూ తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్యం సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కొరత తలెత్తుతోంది. కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లోతో పాటు ఎత్తొండ, హంగర్గ ఫారం గ్రామాలలో పారిశుధ్య, తాగునీటి సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు దృష్టి సారించి గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



సిరికొండలో భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ మార్చి 8 : సిరికొండలో గల లొంక రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. నియోజక వర్గం అభివృద్ధి పథకం నుంచి మంజూరైన నిధులతో సిమెంటు రోడ్డును నిర్మిస్తారని ఎమ్మెల్యే చెప్పారు. ఆలయం అభివృద్ధికి కోసం నిధులు సమాకూరుస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఆలాయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు సంతోష్, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బాకారం రవి,ఎర్రన్న, బాల్‌రాజ్‌నాయక్,బాకారం సంతోష్ చందర్,మల్లేష్, దేగం సాయన్న,ఆసీఫ్,మాజీ సర్పంచ్ సంజీవ్,మహేష్‌రెడ్డి, రాజేశ్వర్, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు వెలికితీయాలి

మోపాల్: విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు వెలికి తీయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని శుక్రవారం కంజర్‌గ్రామ శివారులో ఉన్న మహాత్మజ్యోతిబాపూలే పాఠశాలలో రూ.19 కోట్లలతో నిర్మించిన అదనపు గదులను ఆయన ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కన్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాభ్యాసాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థుల్లో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతా యువకులే ఉన్నారన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న అనేక మంది ఉన్నతమైన స్థాయిలో ఉన్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగాలన్నారు.రాబోయే రోజుల్లో ప్రతీ మండలానికి అంతర్జాతీయ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలో ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో సత్యనాత్‌రెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పా గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మునిపల్లి సాయరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజకిషన్, పార్టీ అధ్యక్షుడు సాయరెడ్డి, సతీష్‌రెడ్డి, గంగాప్రసాద్, ప్రతాప్, పోశెట్టి, సతీష్‌రావ్, తదితరులు ఉన్నారు

నలంద పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పెర్కిట్, మార్చి8: మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో శుక్రవారం 20వ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంఈవో రాజగంగారాం పాల్గొని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. కార్యక్రమానికి టీవీ ఆర్టిస్టులు బుల్లెట్ బాస్కర్, నరేష్, తదితరులు పాల్గొని అలరించారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక జానపద నృత్యాలు చేస్తూ అలరించారు. పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, 20ఏళ్లుగా ఆదరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ఆర్మూర్‌టౌన్ , మార్చి8: పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషాదారణలతో నృత్యలు, పాటలు పాడుతూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో ఉత్తమంగా వ్యవహరించి శ్రద్దతో ఏకగ్రాతతో ఉపాధ్యాయులు బోధించే విషయాలను తూచ తప్పకుండా విని విశ్లేషించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చందన, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు

బోధన్‌రూరల్, మార్చి 8: కేంద్ర ప్రభుత్వం అనుసరించే మతోన్మాద ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు నాగమణి, బీపాషా బేగంలు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తట్టికోటలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కులను లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రెహానాబేగం, అరుణ,విజయలక్ష్మీ, విజయ, మల్లమ్మ, లక్ష్మీ,గంగామణి, బుజ్జిలతో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

● మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిరికొండ: అంతర్జాతీయ మహిళ దినోత్సవ పోరాటా స్ఫూర్తితో దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతి శీల మహిళ సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు రమా శ్రామిక మహిళలకు పిలుపునిచ్చారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మానస అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రమా మాట్లాడారు.మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ప్రతిఘటిద్దామని అన్నారు. సమాజంలో మహిళలపై ఇంట, బయట తీవ్ర వివక్షత కొనసాగుతుందన్నారు.పురుషాధిక్యత రాజ్యమేలుతుందన్నారు.స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చిన నేటి సమాజంలో వివక్షతకు, స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తు పెద్ద ఎత్తున పోరాటాలు చేయడానికి ముందుకు రావాలని రమా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్,డివిజన్ నాయకులు దామోదర్,పీవోడబ్ల్యూనాయకులు జమున,స్వరూప,మౌనిక,మాధూరి,కవిత తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీ ప్రభుత్వం దేశంలో మత విద్వేశాలు రెచ్చగొడుతోంది

పెద్దబజార్: 2014నుంచి బీజేపీ ప్రభుత్వం దేశంలో మత విద్వేశాలు రెచ్చగొడుతూ ప్రజల్లో మత ప్రతిపాదికన చీలికలు తెచ్చి మెజార్టీ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు చేస్తోందని పౌరహక్కుల సంఘం నాయకులు ఆల్గోట్ రవీందర్ ఆరోపించారు. నగరంలోని కోటగల్లీలో గల ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం 50వసంతాల సభలను ఈనెల 9,10తేదిల్లో హైదరాబాద్‌లోని సుందరయ్యభవన్‌లో జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రావ్, బిక్‌సింగ్, జలందర్, తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట విషాదం



రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

ఆర్మూర్‌రూరల్, మార్చి8: ఆర్మూర్ ప్రాంతంలో శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. పండగ పూట వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జక్రాన్‌పల్లి మండలం గన్యతాండాకు చెందిన ముగ్గురు యువకులు గోదావరి స్నానానికి వెళ్ళి శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో గల్లంతు కావడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గన్యతాండాకు చెందిన అజ్మీర సాయినాథ్, అజ్మీర మున్నా అలియాస్ సాయికిరణ్, బానవత్ లోకేష్‌తో పాటు మరో ముగ్గురు అద్దె కారులో పోచంపాడ్‌కు గంగస్నానానికి వచ్చినట్టు సమాచారం. లక్ష్మీకెనాల్ వద్ద వారు స్నానాలు చేసిన అనంతరం శివాలయాన్ని దర్శించుకునే ఉద్దేశంతో వచ్చినట్టు తెలిసింది. ముప్కాల్ శివారులోని లక్ష్మీకాలువ రెగ్యులేటర్ వద్ద స్నానానికి దిగిన వారు మృతి చెందారు. వీరిలో అజ్మీర మున్న, సాయినాథ్ ఇంటర్ చదువుతుండగా, బానవత్ లోకేష్ హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గోదావరి తీరంలో వేసవిలో పంట పొలాలకు మట్టిని తరలిస్తుంటారు. మట్టిని తీసే క్రమంలో పెద్ద గుంతలు ఏర్పడడంతో నీటిలోతు ఎక్కువ ఉంటుంది.. ముందుగా ఒకరు స్నానం చేయడానికి దిగి ఈత రాకపోవడంతో నీట మునుగుతుండగా ఇద్దరు స్నేహితులు ఆయనను కాపాడడానికి ప్రయత్నించి వారు కూడా నీటిలో మునిగిపోయారు. మరో ముగ్గురు స్నేహితులు భయపడి అక్కడి నుంచి పరారైనట్టు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి

వేల్పూర్ మండలం అంక్సాపూర్ వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి చెందడం వారి కుటుంబంలో విషాదాన్ని నింపింది. దొన్కల్ గ్రామానికి చెందిన మాడవేటి రవీందర్ ఆర్మూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకునే నిమిత్తం తన కుమారుడు శివరాజ్‌తో కలిసి వస్తుండగా అంక్సాపూర్ శివారులో ప్రమాదం ఆగివున్న లారిని ఢీకొన్న ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా తన వాహనాన్ని ఏలాంటి సూచికలు పెట్టకుండా రోడ్డుపై నిలపడంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిశాయి. జాతీయరహదారులపై వాహనాలు నిలిపే సమయంలో సూచికలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించినప్పటికీ వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అమాయకులు బలవుతున్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



విద్యుత్ లైట్లలో వెలిగిపోతున్న కాశీ విశ్వనాథ ఆలయం

డిచ్‌పల్లి, మార్చి 8: హర హర శివ శివ శంభో శంఖర అంటూ భక్తులు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం తెల్లవారు జామున నుంచి రాత్రి వరకు ఆలయాల ప్రాంగణాలు శివ నామస్మరణలతో మార్మోగాయి. భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని స్ఫటిక లింగేశ్వర స్వామి శివాలయంలో ఉదయం నుంచే భక్తుల రాక ప్రారంభం అయింది భక్తులు శివునికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయానికి రంగురంగుల విద్యుత్ లైట్లు అమర్చడంతో విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. ధర్మారం (బి) బ్రహ్మంగారి ఆలయంలో గల శివాలయం లో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగ సముద్రం గ్రామ శివారులో గల శివాలయంలో పూజలు చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరిగింది. సుద్దపల్లి శివాలయం, బొమ్మల గుడి విజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏడో పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాశ్ దంపతుల హాజరై ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. లింగ సముద్రం గ్రామంలో జరిగిన రథోత్సవ కార్యక్రమానికి చుట్టూ పక్క గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో పలు శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి శివాలయాల వద్ద బారులు తీరి తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం ఆయా ఆలయాలలో నిర్వాహకులు అన్నదానం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.



మామిడిపల్లి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

'ప్రభుత్వ ఉద్యోగులపై హరీష్‌రావ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం'

నిజామాబాద్‌అర్బన్,మార్చి 8: రైతుబంధు డబ్బులు ఆపి ఏసీ రూంల్లో కూర్చునే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించిందని మాజీ మంత్రి హరీష్‌రావ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతకరమని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన ఉద్యోగులను అవమానించే విధంగా హరీష్‌రావ్ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వెంటనే ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎండి.జమీలుల్లా, ప్రధానకార్యదర్శి రమణచారి, మహిళ అధ్యక్షరాలు శివనాగమణి, రాష్ట్ర బాధ్యులు గంట్యాల ప్రసాద్‌లు ఒక ప్రకటనలో హరీష్‌రావ్ వ్యాఖ్యలను తప్పుపట్టారు.హరీష్‌రావ్ వ్యాఖ్యలు ఉద్యోగుల మనోభావాలను కించపర్చే విధంగా ఉన్నాయని ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ధర్మేందర్,శ్రీకాంత్‌లు ఒక ప్రకటనలో తప్పు పట్టారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్ర ప్రభుత్వ రైతులకుందించే రైతుబంధు పథకాన్ని ఆపి ఏసీరూముల్లో కూర్చునే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యను టీఎస్ పీఆర్టీయూ కమ్మర్‌పల్లి మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి చంద్రశేఖర్, అంజద్‌సుల్తాన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంత్రి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతకరంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్న ఉద్యోగులను హరీష్‌రావు వ్యాఖ్యలు అవమానించడమేనన్నారు. రైతుబందుకు తాము వ్యతిరేకులంకాదని కాని ఉద్యోగుల జీతాలకు, రైతుబంధుపథకానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు గతల ప్రభుత్వం ఉద్యోగుల జీతాలపై దుష్ప్రచారం చేసి ప్రజల్లో ఉద్యోగులపట్ల వ్యతిరేకతను తిసుకువచ్చేప్రయత్నం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం హరీష్‌రావు వ్యాఖ్యలు అదే తరహాలో ఉన్నాయన్నారు.గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఇప్పటివరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యఅలు పెండింగ్‌లోనే ఉండిపోయాయని బాడా కాంట్రాక్టర్‌కు మాత్రం బిల్లు మంజూరీ చేసి న చరిత్ర అప్పటి ఆర్థికశాఖ మాజీ మంత్రి హరీష్‌రావుదేనని ఆరోపించారు. జీతాలు సరైన సమయానికి రాక బ్యాంక్ రుణాలు, ఇత్రాత్ర ఈఎంఐలు ఫైన్‌లతో చెల్లించామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దీన్ని నవరిస్తుంటే ప్రజలను రైతులను ఉద్యో గుపై ఉసిగొల్పుతు ప్రయోజనం పొందాలని యేచించడం బాదాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా మండలాల బాద్యులు రాజేశ్వర్ గౌడ్, బాల్‌రాజ్, శ్రీనివాస మూర్తి, రాధాకిషన్, గణేష్, జ్ఞానేశ్వర్, రోహిత్, మంజుల, వర్ష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాజాన్ని మార్చే శక్తి మహిళలకు ఉంది



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యానారాయణ గుప్తా



మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ గుప్తా

పెద్దబజార్ ,మార్చి 8: సమాజాన్ని మార్చే శక్తి మహిళలకు ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మారుతినగర్‌లో ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వకుండా సంవత్సరానికి 365రోజులు గౌరవిస్తే మహిళలపై గౌరవం పెరిగి అత్యాచారాలు తగ్గుతాయని అన్నారు. ప్రధాని మోదీ మహిళలకు గౌరవిస్తూ సుకన్యసమృద్ధి యోజన కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. అంతే కాకుండా ముస్లింమహిళలపై త్రిపుల్‌తలాఖ్ రద్దు చేసి వారికి గౌరవాన్ని కల్పించారన్నారు. సమాజంలో నీచమైన రాజకీయ నాయకులు కొందరు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు వారం రోజుల కితం పక్క జిల్లా నిర్మల్‌లో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

● బొప్పాపూర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

రుద్రూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రూరు మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు దత్తుల ఆధ్వర్యంలో మహిళలను శాలువాతో సన్మానించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కొరకు చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు మండల ఉపాధ్యక్షుడు నడిపింటి నగేష్, నిజామాబాద్ జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి పట్ల సురేష్, దువ్వ రవి, భూమన్న, సుదర్శన్‌గౌడ్, శ్రావణ్, కృష్ణ, కుర్మాజీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

● రుద్రూరులోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో..

రుద్రూరులోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి సమీన్, కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్‌వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మహిళలను సన్మానించిన పీడీఎస్‌యూ నాయకులు

డిచ్‌పల్లి: అంతర్జాతీయ మహిళ దినోత్సవంసందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వర్సిటీలో పనిచేస్తున్న మహిళ సిబ్బందిని శాలువలతో సన్మానించి మహిళ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ వర్సిటీ కార్యదర్శి జయంతి మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ పోషన కోసం ఇంట్లో మరియు బయట ఎంతో కష్టపడుతున్నారని వర్సిటీలో మహిళ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలిచాలని వేతనాలతో పనులు చేస్తున్నారని ప్రభుత్వం వారికి వెంటనే కనీస వేతనం తో పాటు రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ వర్సిటీ నాయకులు నవ్య, అనూష, బిందు, పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో గల సీఎస్ఐ వెస్లీ చర్చిలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి బైబిల్ లోని స్త్రీలకు గుర్చి సంఘ కాపరి రెవ జి దినాకర్ సందేశం అందించారు. ఈ సందర్భంగా స్త్రీలను ఘనంగా సన్మానించారు. స్త్రీలు దైవ భక్తి, కుటుంబం పట్ల బాధ్యత చైతన్య వంతులు అయి ఉండాలని కాపరి బోధించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, కృప, శోభమ్మ, శిరిష, దేవరాజు, దేవరాజు, ప్రభాకర్, పౌలు, ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

మహిళ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వ మహిళ వ్యతిరేక విధానాలను పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని మామిడిపల్లిలో మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత మాతకు జై అంటునే బేటి బచావో బేటి పడావో నరేంద్రమోదీద నినాదిస్తూనే ప్రతీరోజు వందలాది మంది ఆడ పిల్లల ఉసురుపోసుకుంటున్నారన్నారు. ప్రేమోన్మాధంతో దాడులు నిత్యకృత్యం అయ్యాయని, 33శాతం రిజర్వేషన్ అమలు ఇంకెప్పుడు అని ఆయన పాలకులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు నాయకురాలు మమ్మది, లలిత, గంగక్క, నర్సవ్వ లక్ష్మీ, కాలేద, షహద, ఫతిమాబేగం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రి వేడుకలు


నీలకంఠేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మేయర్ దంపతులు


వెల్మటూర్‌లో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్


కోడెదూడల్ని తిప్పి మొక్కులు చెల్లించుకుంటున్న సివిల్ న్యాయాధికారి


సిద్దులగుట్టపై పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి దంపతులు

- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- ఘనంగా శివరాత్రి వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఆలయాల్లో ప్రముఖుల ప్రత్యేక పూజలు

నిజామాబాద్అర్బన్,మార్చి8: జిల్లాలోని శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూభక్తి పారవశ్యంతో ఆలయాలను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల శివనామస్మరణ, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయాలల్లో అభిషేకాలు, పంచామృత అభిషేకాలతో భక్తులు శివున్ని పూజించారు.నగరంలోని ప్రముఖ శివక్షేత్రాలయిన నీలకంఠేశ్వరాలయం, శంభునిగుడి,శ్రద్ధానంద్‌గంజ్‌లోని ఉమామహేశ్వరాలయం,నాగారంలోని నందిగుట్ట, కోటగల్లీలోని మార్కెండేయ మందిరం తదితర ఆలయాలు భక్తులకు కిటకిటలాడాయి.ఆలయాల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. బారీకేడ్లు, టెంట్లు, చలువ పందిళ్ల వేశారు.శివరాత్రి సందర్భంగా రాత్రి జాగరణ చేసేందుకు ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు.

● ఆలయాల్లో ప్రముఖుల పూజలు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం నగరంలోని నందిగుట్ట శివాలయం, శ్రీరామకేతు ఆలయం, శ్రీభక్త మార్కెండేయ ఆలయం, ఉమామహేశ్వరాలయం, శంభునిగుడి, నీలకంఠేశ్వరాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతకు, అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీక శివరాత్రి అని ఉపవాస దీక్షలతో, జాగరాలతో భక్తులు శివుని కొలుచ్చుకునే పండుగ ఇది అని ఆయూరారోగ్యాలతో భక్తిశ్రద్ధలతో భక్తులు ఈ పండుగను నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ఆయన వెంట కార్పోరేటర్లు పంచరెడ్డిప్రవళిక, నిచ్చెంగిలత, మాస్టర్ శంకర్, మమత, తదితరులు ఉన్నారు. పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్ శుక్రవారం శివరాత్రి సందర్భంగా పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి నగరంలోని శంభునిగుడిలో అర్వింద్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. నగరమేయర్ దండునీతుకిరణ్ శేఖర్ దంపతులు నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత నగరంలోని శంభునిగుడి, నందిగుట్టతో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి నీలకంఠేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

● కోటగల్లీలో మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

పెద్దబజార్:నగరంలోని కోటగల్లీలో గల మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ 21వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లును ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కొండపాక సుదర్శన్, గంగాధర్,సాయిలు,అగ్గురమేష్, సంతోష్, సల్లసత్యనారాయణలు తెలిపారు.

సిరికొండ:మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలొంక రామలింగేశ్వరుని ఉత్సవాల్లో పాల్గొనడానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం పట్టువస్త్రాలు, మంగళసూత్రాన్ని తీసుకొచ్చారు.ఆలయ అర్చకులు, దేవాలయ కమిటి సభ్యులు పూర్ణ కుంబంతో స్వాగతం తెలిపారు. ఎమ్మెల్యే గర్భగుడిలో శ్రీరామలింగేవ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్మ భాస్కర్‌రెడ్డి, బాకారం రవి, బాల్‌రాజ్ నాయక్, ఎర్రన్న, బాకారం సంతోష్,నర్సారెడ్డి,ఉమ్మాజీ నరేష్, కుందేళ్ల శ్రీనివాస్,దేగం సాయన్న, తదితరులు ఉన్నారు.

ఇందల్‌వాయి: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని తిర్మన్‌పల్లి, గన్నారం గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు శివనామస్మరణ చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుంచి ఆల యం వద్ద భక్తులు బారులుతీరారు. గన్నారం ఆలయానికి భక్తులు భారీగా రావడంతో ఆలయం నుంచి రోడ్డు వరకు వరుసలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు మంచినీటి వసతితో పాటు టెంట్లను ఏర్పాటు చేశారు. నూతనంగా తిర్మన్‌పల్లి గ్రామంలో నిర్మించిన శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో పల్లకీ సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయకమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రెంజల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కందకుర్తి, నీలా, రెంజల్, తాడ్‌బిలోలి, కూనేపల్లి, కల్యాపూర్ గ్రామాల్లోని పురాతన శివాలయాలు కిక్కిరిశాయి. శివనామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. వేకుల జాము నుండే భక్తులు దేవాలయాలకు పోటెత్తడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోదావరి పరివాహర ప్రాంతమైన కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రం భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.

భీమ్‌గల్‌రూరల్: శివరాత్రి మహాపర్వదినాన్ని పురష్కరించుకొని శుక్రవారం ఉదయం నుంచే భీమ్‌గల్ మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసాయి.బడాభీమ్‌గల్ రాజరాజేశ్వర స్వామి, కుప్కల్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి, మోతె గ్రామంలోని శివాలయానికి, అంక్సాపూర్ గ్రామంలోని పాదరసలింగానికి భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో వీడీసీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

బోధన్‌రూరల్: పరమేశ్వరుని ఆశీర్వాదంతో దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వరాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు.

● శివనామస్మరణతో మారుమోగిన శివాలయం

బోధన్‌లోని ఏకచక్రేశ్వరాలయం శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో ఆలయం మారుమోగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ దంపతులతో పాటు పట్టణ ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నె హనుమంతరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో వేద పండితులు గణేష్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్,మహేష్‌లతో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా తాహెర్ బీన్ హందాన్, జడ్పీ వైస్ చైర్మన్ రజితా యాదవ్, మాజీ జడ్పీటీసీ అల్లెలావణ్య రమేష్, మానాల మోహన్‌రెడ్డి, బిల్ల రామ్మోహన్, మాజీ డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌రావు పట్వారీ, వినోద్‌కుమార్, హరికాంత్‌చారిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని అడ్కాస్ లింగమయ్య, కోటగిరి, ఎత్తొండ, కారేగాం, పొతంగల్, సుంకిని గ్రామాలతో పాటు పలు శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కఠిన ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవీపేట:శివరాత్రి ఉత్సవాలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాళేశ్వర్ రాజరాజేశ్వర ఆలయం, జన్నేపల్లిలోని శివాలయం, నవీపేటలోని లింగమయ్య గుట్ట శివాలయం, ఫకీరాబాద్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం

మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కల్యాణం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు భూమాచారి, శ్రీధర్, కృష్ణ, ప్రకాష్, రాజు, సంజీవ్, బ్రహ్మయ్య, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం రుద్రూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని పలు ఆలయాలను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.రుద్రూరు మండలంలోనిరాజరాజేశ్వర స్వామి, భక్త మార్కండేయ, వీరభద్ర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ కార్యక్రమాలలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మహాశివరాత్రి పర్వదిన వేడులను శుక్రవారం కమ్మర్‌పల్లి మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయం నుండే మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతూ..శివన్నామస్మరణతో మారుమ్రోగాయి. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కొలువుదీరిన స్వయంభులింగ బాల రాజరాజేశ్వరస్వామి ఆలయాంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగానిర్వహించారు. భక్తులుహాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆర్మూర్ సివిల్‌న్యాయాధికారి వేముల దీప్తి కుటుంబసమేతంగా బాలరాజరాజేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఆమెతో పాటు న్యాయవాదులు సరసం చిన్నారెడ్డి, అవారి రమేష్, అవులఅశోక్ ఉన్నారు.తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ బెల్లంతో తులాభారం చేయించి భక్తులకు పంపిణీ చేసే అనవాయినీ కొనసాగించారు.గ్రామ మాజీ సర్పంచ్ బద్దం పద్మ చిన్నారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రేగుంట దేవేందర్, ఎంపీటీసీ అనిల్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రమేష్, కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మెండోర:మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హరహర మహదేవ శంభో శంకర ఓం నమ శివాయ నామస్మరణాలతో మండలంలోని పోచంపాడ్, వెల్కటూర్, మెండోరు, బుస్సాపూర్, కోడిచర్ల, సావెల్ గ్రామంలో శివాలయాలు హోరెత్తాయి. వెల్కటూర్‌లో పార్వతి రాజారాజేశ్వరస్వామి కల్యాణంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఎంపీ అర్వింద్‌కి కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువ, మెమోంటోతో సన్మానించారు. పోచంపాడ్ శ్రీరామ లింగేశ్వర స్వామిని వేకువజామున నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.శివాలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలె త్తకుండా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

మోస్రా: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోస్రా గ్రామ శివారులోని జోడు లింగాల శివాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి రాత్రి అంత భక్తి భజనలతో జాగరణ చేస్తూ భక్తి పాటలు పాడుకున్నారు.


ఉప్లూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి


పోచంపాడ్ శివాలయంలో పూజలు చేస్తున్న సునీల్‌రెడ్డి దంపతులు

నిజామాబాద్ రూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రూరల్‌లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులుతీరారు. శుక్రవారం ఉదయం నుంచే శివలింగాలకు అభిషేకాలు చేశారు. హరహర మహదేవ శంభో శంకర అనే భక్తుల నినాదాలతో ఆలయాలు మారుమోగాయి. మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం లింగేశ్వరగుట్ట ఆశ్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారిలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆశ్రమ పీఠాధిపతి బాలయోగి పిట్లకృష్ణ మహారాజ్ ఆశీస్సులు పొందారు.

పెర్కిట్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం సిద్దులగుట్టపై శివాలయంలో భక్తులతో శివనామ స్మరణాతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. హరహర మహదేవ శంభో శంకర ఓం నమ శివాయ నామస్మరణాలతో శివాలయాలు హోరెత్తాయి. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు శివాలయంలో సిద్దేశ్వరునికి అభిషేకాలు, అర్చన లు, ప్ర త్యేక పూజలు నిర్వహించారు. సిద్దులగుట్టపై ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, ఆర్మూర్ మండల తహసీల్దార్ కె.గజానన్‌లు సిద్దేశ్వరునికి అభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్స కమిటీ సభ్యులు బి.సుమన్, బోండ్ల ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం


జక్రాన్‌పల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జక్రాన్‌పల్లి, మార్చి8: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు సుమారు రూ.20లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారు. ఈనిధుల మంజూరుకు కృషి చేసిన నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జక్రాన్‌పల్లి, మునిపల్లి మాజీసర్పంచ్‌లు ఎం.చిన్నసాయిరెడ్డి, కె.నర్సారెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్, కాంగ్రెస పార్టీ నాయకులు లక్ష్మణ్, అక్బర్, జైడి మల్లేష్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఘోర అగ్నిప్రమాదం

-రూ.5లక్షల ఆస్తి నష్టం

ఖిల్లా,మార్చి8:నగరంలోని అహ్మదీబజార్ సమీపంలో గల శంబునిగుడి ఆలయం వద్ద ఉన్న అహ్మద్ ఎస్టెట్ అనే భవనంలో గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ.5లక్షల నగదు అగ్నికి ఆహుతయినట్లు యజమాని తెలిపారు. ప్రమాదవశాత్తు వి ద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లనే జరిగినట్లు అగ్నిమాపక శాఖాధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ ప్రాంతంలో విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. ఈ నేపధ్యంలో రాత్రి ఎదురుగా గల భవనంలో అగ్నిప్రమాదం జరుగడంతో ప్రజలు ఆందోళన చెందారు. భవనంలో టైలరింగ్ షాపు ఉందని, అందులో గ్యాస్ సిలిండర్ ఉన్నట్లుగా గుర్తించిన అధికారులు దానిని వెంటనే తొలగించడంతో పెద్ద ప్రమాదం జరుగలేదు. భవనంలో ఉన్న ఓ డ్వాక్రగ్రూప్ మహిళ చీరల వ్యాపారం చేస్తుందని చీరలు అమ్మిన సొమ్మును సైతం దుకాణంలోనే ఉంచి వెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందిఘటన స్థలానికి సకాలంలో చేరుకుని మంటలను ఆర్పారు. దీంతో మంటలు ఇతర భవనాలకు వ్యాప్తి చెందలేక పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

అడవికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు


అగ్నిగి ఆహుతి అవుతున్న అడవిసంపద

ఇందల్‌వాయి, మార్చి 8: మండల కేంద్రంలోని 44వ నంబరు జాతీయ రహదారి పక్కన గల నర్సరీ ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర అడవి అగ్నికి ఆహుతయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో రాహదారిపై నుంచి వెళ్లే వాహనదారులకు పొగవల్ల వాహనాలు నడుపలేక ఇబ్బంది పడ్డారు. రోడ్డు పక్కన గల పెద్దచెట్లు సైతం అగ్నికి ఆహుతయ్యాయి.వాహనదారులు అడవీ శాఖాధికారులకు సమాచారం అందించడంతో అటవీశాఖాధికారులు ఘటన స్థలానికి చేరుకుని నిప్పును ఆర్పడానికి యత్నం చేశారు. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇలాగే అడవి సంపదకు నిప్పటించారని ప్రతిసారి వేసవిలో అడవికి నిప్పు పెడుతే అడవి సంపదకు నష్టం కల్గిస్తున్నారని ఆ శాకాధికారాలు తెలిపారు. ఈసందర్భంగా ఎఫ్‌ఆర్‌వో రవి మోహన్‌భట్ మాట్లాడుతూ అడవిసంపదను ప్రతీ ఒక్కరు కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు అడవీ సంపదను ధ్వంసం చేయాలనుకున్నట్లు తమ దృష్టికి వచ్చిన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

వాగులో పడి వ్యక్తి మృతి


కుర్మెశ్రీనివాస్(ఫైల్)

మాక్లూర్ , మార్చి8: మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వల్లభపూర్ గ్రామశివారులో గల వాగులో కుర్మెశ్రీనివాస్(35) అనే వ్యక్తి వాగులో పడి మృతి చెందాడని గ్రామ స్థులు తెలిపారు. మృతుడు శ్రీనివాస్ మండలంలో వల్లభపూర్ గ్రామానికి చెందినవా డు కాగా ఈనెల 5న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఎక్కడ వెతి కిన జాడ తెలియరాలేదు.శుక్రవారం వాగులో మృతదేహం కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్య మానస, కుమారుడు, కూతురు ఉన్నారు. గత ఐదేళ్ల నుంచి భార్య పుట్టింటిలో పిల్లలతో ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. మృతుడి తండ్రి కర్రెన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

ఆర్మూర్‌టౌన్, మార్చి8: గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్‌సన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత మత్తుకు బానిసకావోద్దని, గంజాయి మహామ్మరిని తరిమికొట్టడానికి ప్రజలు సహకారించాలని అన్నారు. గంజాయి సేవించిన, విక్రయించిన తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడిచిన 70రోజుల్లో 27కేసులు నమోదు చేశామని, 325మందిని బైండోవర్ చేశామని, కల్తీకల్లు తయారు చేయవద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు.

సీసీ, డ్రైనేజీ పనుల పర్యవేక్షణ


డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

రుద్రూరు,మార్చి 8: రుద్రూరు మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్ ఎన్‌ఆర్‌ఈ జీఎస్ నిధుల కింద జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను పర్య వేక్షించారు. పనులు నాణ్యతతో శరవేగంగా జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, దువ్వ రవి, సుదర్శన్‌గౌడ్, సురేష్, కృష్ణ, దత్తు, కుర్మాజీ సాయిలు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.140	రూ.215	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.220	రూ. 250

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.65,200	రూ.60,100	రూ.760

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : శైతాన్ (హిందీ)(10.20,1.20, 4.20,7.20,10.20)
స్క్రీన్-2 :గామి(10.00, 1.10, 4.20, 7.35, 10.45)
స్క్రీన్-3 : భీమా (12.20,6.55)
: దునే పార్ట్-2 (ఇంగ్లీష్) (3.25)
:ఆపరేషన్ వాలెంటైన్ (10.00)
స్క్రీన్-4 : బాబు (1.30)
: రికార్డుబ్రేక్ (4.15)
:మంజుమెల్‌బాయ్స్ (మళయాలం) (7.15)
:ప్రేమలు (10.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : భీమా (10.50,1.40, 4.30,7.30,10.30)
స్క్రీన్-2 ప్రేమలు (1,30,7.30)
: రికార్డుబ్రేక్ (4.30)
స్క్రీన్-3 :గామి(10.30, 1.30, 4.30, 7.30, 10.30)

దేవి :ప్రేమలు (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : భీమా (11.00, 2.15, 6.15 9.15,)
నటరాజ్ : శైతాన్ (హిందీ)(11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : గామి (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్